ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.12.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

**1.** విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు నుంచి వారం రోజుల పాటు అమెరికాలో పర్యటిస్తారు.

2. విఖ్యాత దర్శకుడు, పద్మశ్రీ, పద్మ భూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్యామ్ బెనెగల్ అంత్యక్రియలు ఈ మద్యాహ్నాం ముంబై శివాజీ పార్కులో జరుగుతాయి.

**3.** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ జాగో గ్రాహక్ జాగో , జాగృతి యాప్లు , జాగృతి డాష్ బోర్డును ప్రారంభిస్తుంది.

**4.** వెస్ట్ ఇండీస్ తో జరుగుతున్న ICC ఛాంపియన్ షిప్ మూడు మాచ్ ల వన్ డే సిరీస్ లో భాగంగా భారత మహిళల క్రికెట్ జట్టు వడోదర కోటాంబి స్టేడియంలో ఈ మద్యాహ్నాం జరుగుతుంది.

## JS US

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు నుంచి వారం రోజుల పాటు అమెరికాలో పర్యటిస్తారు. పర్యటన సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రితో సమావేశమై పలు ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలు సహా అంతర్జాతీయ ప్రాముఖ్యం కలిగిన అంశాలను చర్చిస్తారు. అమెరికాలో భారత దౌత్య అధికారులతో (కాన్సుల్ జనరల్స్) ఏర్పాటయ్యే సమావేశానికి జైశంకర్ అధ్యక్షత వహిస్తారు.

## NSD

## PM-SHYAM BENEGAL

విఖ్యాత దర్శకుడు, పద్మశ్రీ, పద్మ భూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్యామ్ బెనెగల్ అంత్యక్రియలు ఈ మధ్యాహ్నం ముంబై శివాజీ పార్కులో జరుగుతుంది. ఈ మేరకు మహారాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లు సంతాపం ప్రకటించారు. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోది కూడా బెనెగల్ మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. శ్యామ్ బెనెగల్ దర్శకత్వ ప్రతిభను ప్రశంసించారు. భారతీయ సినిమాపై ఆయన ప్రభావం అపారమని మోది ఒక సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఆయన సినిమాలు అన్ని వర్గాల ప్రజలను ఎప్పటికీ ఆకట్టుకుంటూనే ఉంటాయని వ్యాఖ్యానించారు. 90 ఏళ్ళ శ్యామ్ బెనెగల్ తీవ్రమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ముంబైలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కన్ను మూశారు.

**NSD**

## VICE-PRESIDENT

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రెండు రోజుల పర్యటనకై రేపు తెలంగాణ రాష్ట్రానికి రానున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఉప రాష్ట్రపతి రేపు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి ICAR-కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శిస్తారు . అక్కడ సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న 500 మంది రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారు . సేంద్రీయ రైతులను ఆయన సన్మానిస్తారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొంటారు. అదే రోజు శంషాబాద్ లోని కన్హా శాంతివనంలో ఉప రాష్ట్రపతి బస చేస్తారు.

**DESK**

## VAISHNAW - SMARTPHONE

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి 8 నెలల్లో స్మార్ట్ ఫోన్ల ఎగుమతి విలువ లక్ష కోట్ల రూపాయలు దాటిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఉత్పత్తి సంబంధిత ప్రోత్సాహకం (PLI) పథకం వల్ల కిందటేడాదితో పోలిస్తే ఈ ఏడాది స్మార్ట్

ఫోన్ల ఎగుమతి 45 శాతం మేర పెరిగిందని ఆయన వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు లక్షా 70 వేల కోట్ల రూపాయల స్మార్ట్ ఫోన్ల ఎగుమతి విలువను సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. స్మార్ట్ ఫోన్ల రంగంలో PLI పథకం ద్వారా మూడు లక్షల మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు, ఆరు లక్షల మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభించాయి.

**NSD**

## CENTRE GRANTS - UP & AP

ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో గ్రామీణాభివృద్ధికి గాను 15వ ఆర్థిక కమిషన్ రెండు వేల కోట్లకు పైగా నిధులను విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్ కి 1 ,598 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ కి 4 46 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేసినట్లు పంచాయతీ రాజ్ శాఖ ప్రకటించింది. ఈ నిధులను పంచాయతీ రాజ్ సంస్థలు, గ్రామీణ, స్థానిక సంస్థలు తమ అవసరాలకు వినియోగించుకుంటాయి. గ్రామీణ పాలనా వ్యవస్థ రూపురేఖలు మార్చేందుకు ఈ సంస్థలకు నేరుగా నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వర్గాలు తెలియజేశాయి.

**NSD**

## RD PARADE

2025 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఢిల్లీ కర్తవ్య పత్ లో ఏర్పాటయ్యే శకట ప్రదర్శనలకు "స్వర్ణి మ్ భారత్: విరాసర్ ఔర్ వికాస్" అనేది ఇతివృత్తమని రక్షణ మంత్రిత్వశాఖ తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్, బీహార్, చండీగఢ్, గోవా, ఝార్ఖండ్, కర్ణాటక తదితర 15 రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాల శకటాలు ఈ ఇతివృత్తాన్ని ప్రతిబింబిస్తాయి. 11 కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల, విభాగాల శకటాలు కూడా ప్రదర్శనలో పాల్గొంటాయి.

**NSD**

## CONSUMER AFFAIRS

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ జాగో గ్రాహక్ జాగో , జాగృతి యాప్లు , జాగృతి డాష్ బోర్డును ప్రా రంభిస్తుంది. వినియోగదారుల ప్రయోజనాలకు భంగం కలిగించే అంశాలను పరిష్కరించడంలో కేంద్రీయ వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ CCPA సామర్థ్యాన్ని ఈ యాప్లు మెరుగుపరుస్తాయి. వినియోగదారులు ఆన్లైన్ లో జరిపే లావాదేవీ సమయంలో అపాయకర URL లు ఎదుర్కొన్నప్పుడు ఈ యాప్లు అప్రమత్తం చేస్తాయి. చట్టవ్యతిరేక లింక్ గా భావించే URL లు కనుగొన్నప్పుడు వినియోగదారులు చేసే ఫిర్యాదులను సీసీపీఏ సూమోటో గా స్వీకరించి తదుపరి చర్యలను తీసుకుంటుంది. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి న్యూఢిల్లీ లో ఏర్పాటయ్యే కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. యాప్ లు సహా వినియోగదారుల రక్షణ నిమిత్తం పలు పథకాలను మంత్రి ప్రారంభిస్తారు. వర్చువల్ హియరింగ్స్ , డిజిటల్ ఆక్సెస్ టు కన్స్యూమర్ జస్టిస్ ఇతివృత్తంగా ఈ ఏటి కార్యక్రమాలు జరుగుతాయి.

**NSD**

## PUDUCHERRY-BSNL NETWORK

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ – BSNL మొబైల్ సర్వీసుల చార్జీలను పెంచే ఆలోచన లేదని ఆ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాబర్ట్ రవి గెరార్డ్ ప్రకటించారు. ప్రజలకు అందుబాటు ధరల్లోనే సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. పుదుచ్చేరిలో తమ సేవలను మరింత మెరుగుపరిచే దిశగా BSNL కొత్త చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా వంద అదనపు టవర్లు నిర్మించాలని నిర్ణయించింది. పుదుచ్చేరిలోని వాంబపట్టులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాబర్ట్ రవి ఈ విషయం వెల్లడించారు. పుదుచ్చేరిలో ఇప్పటికే 130 BSNL టవర్లున్నాయి. ఇప్పుడా సంఖ్య 230కి పెరగనుంది.

**NSD**

## WOMEN'S CRICKET

వెస్ట్ ఇండీస్ తో జరుగుతున్న ICC ఛాంపియన్ షిప్ మూడు మాచ్ ల వన్ డే సిరీస్ లో భాగంగా భారత మహిళల క్రికెట్ జట్టు ఈరోజు స్మృతి మందన నేతృత్వంలో వడోదర కోటాంబి స్టేడియంలో జరిగే రెండో వన్ డే లో పాల్గొంటుంది. మధ్యాహ్నం ఒకటిన్నరకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఆదివారం జరిగిన తొలి మ్యాచ్ ను కైవసం చేసుకున్న మన జట్టు నేటి మ్యాచ్ లో అదే ఊపును ప్రదర్శించాలన్న పట్టుదలతో ఉంది. మూడు వరుస అర్ధ శతకాలతో దూసుకెళుతున్న స్మృతి మందన T-20 ద్వైపాక్షిక సిరీస్ లో అత్యధిక పరుగులు సాధించిన భారతీయ మహిళగా రికార్డు సృష్టించారు.

**NSD**

**IMD-FORECASTING**

గత పదేళ్ళలో భారత వాతావరణ శాఖ – IMD వాతావరణాన్ని అంచనా సామర్థ్యం 40 నుంచి 50 శాతం మేర పెరిగిందని ఆ శాఖ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర అన్నారు. భారీ వర్షాలను అంచనా వేసే సామర్థ్యం కూడా 60 నుంచి 80 శాతం మేర పెరిగిందని ఆయన చెప్పారు. సంస్థలో మౌలిక వనరుల అభివృద్ధి వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. సంస్థ ఏర్పడ్డప్పుడు 80 పరిశీలనా కేంద్రాలు మాత్రమే ఉండేవని, ఇప్పుడు 550 విభాగాలవారీ పరిశీలనా కేంద్రాలు, రెండు వేల ఆటోమేటిక్ వాతావరణ స్టేషన్లు, 39 చోట్ల డాప్లర్ రాడార్లు ఉన్నాయని మహాపాత్ర వివరించారు.

**NSD**

**SHUKLA MP-I 24.12.2024**

**PM-SHYAM BENEGAL**

Prime Minister Narendra Modi has expressed grief on the demise of renowned filmmaker Shyam Benegal. In a social media post, Mr. Modi praised the filmmaker's storytelling, saying that it had a profound impact on Indian cinema. He also said that Mr. Benegal's works will continue to be admired by people from different walks of life.

<><><>SUMIT/0812

**SINGHAL DP-I 24.12.2024**

**CENTRE GRANTS - UP & AP**

The Central Government has released the 15th Finance Commission

grants of over two thousand crore rupees for Uttar Pradesh and Andhra Pradesh for rural development. The Ministry of Panchayati Raj said, more than one thousand 598 crore rupees has been released for Uttar Pradesh and over 446 crore rupees for Andhra Pradesh. The grants will be utilized by Panchayati Raj Institutions and Rural Local Bodies for location specific needs. The Ministry said, the government is providing grants directly to Panchayati Raj Institutions and Rural Local Bodies to transform the landscape of rural local governance. Aligned with Prime Minister Narendra Modi's transformative vision of Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas, Sabka Prayas, this initiative is catalyzing inclusive growth while deepening democratic participation at the grassroots.

<><>DIPENDRA/1135

**SINGHAL DP-I 24.12.2024**

**VAISHNAW - SMARTPHONE**

Electronics and IT Minister Ashwini Vaishnaw has said that the export value of Smartphones has crossed one lakh crore rupees in the first eight months of the current financial year. In a social media post, Mr Vaishnaw said that the Production Linked Incentive (PLI) scheme has led to the growth of smartphone exports in the country by 45 percent as compared to last year. He also said that the government has set a target to increase the export of smartphones to reach one lakh 70 thousand crore rupees in the current fiscal year. The PLI Scheme in the smartphone sector has created over three lakh direct and six lakh indirect jobs.

<><>SUMIT/DIPENDRA/1059

**SINGHAL:: KAMINI DP-I 24.12.2024**

**PUDUCHERRY-BSNL NETWORK**

Bharat Sanchar Nigam Limited (BSNL) has unveiled new initiatives to improve its services in Puducherry, including plans to install 100 additional towers for uninterrupted connectivity. Emphasizing its commitment to affordable services, BSNL Chairman and Managing Director Robert Ravi Gerard announced that the company has no plans to increase mobile service tariffs. He addded that this approach has resulted in 20,000 new connections for BSNL in the past three months, bringing the total number of BSNL users in Puducherry to 75,000. Speaking at an event in Vambupattu village, Mr. Gerard launched several new services of BSNL including free internet TV, National Wi-Fi roaming, and Fiber Internet TV. BSNL TV now offers over 400 live TV channels, along with free access to movies, web series, and documentaries through an OTT Play feature. Wi-Fi

connectivity has also been extended to five villages in Puducherry, including Mannadipattu and Vambupattu, enhancing digital accessibility in rural areas. Puducherry currently has 130 BSNL towers, and the planned addition of 100 towers will significantly enhance network reliability and coverage. BSNL CMD also informed that the company has introduced 4G services with capabilities for future 5G upgrades in Puducherry.

**<><><>Bibin S Nath, Puducherry, MAIL/1031 HRS**

**SINGHAL DP-I 24.12.2024**

**IMD-FORECASTING**

The Weather forecasting accuracy of India Meteorological Department (IMD) has increased by 40 to 50 percent in the last ten years. Talking to the media, Director General of IMD Mrutyunjay Mohapatra said that the accuracy of heavy rainfall has also increased from 60 percent to 80 percent. Highlighting the infrastructural growth of the IMD, Mr Mohapatra said when the weather agency started, they had 80 observation stations, but today they have 550 departmental observatories, two thousand automatic weather stations, and Doppler radars in 39 places. He also noted that 34 more radars will be set up by 2026. Mr Mohapatra said that these observational augmentations will increase the weather forecast accuracy by 10 to 15 percent in the next 5 year.**SAKLEN/1123**

**SINGHAL DP-II 24.12.2024**

**DAY. WOMEN'S CRICKET**

In Women's Cricket, India will take on the West Indies in the second ODI of the three-match ICC Championship series at Kotambi Stadium in Vadodara this afternoon. The match is schedule to begin at 1:30 PM. Earlier, India defeated the visitors by 211 runs in the first ODI played at the same venue on Sunday. This was India's second-biggest victory in Women's ODIs. Batting first, India put up a huge total of 314 for nine in 50 overs. The bowlers then bundled out the West Indies for just 103 runs in 26.2 overs. For India, Renuka Singh Thakur claimed her maiden five wickets haul and earned the Player of the Match award. While Co-skipper Smriti Mandhana shone with the bat, scoring 91 runs. Mandhana has been in outstanding form, scoring a century and four consecutive fifties in her last five innings across formats. The Hosts aims to maintain its momentum after winning T20 International series, 2-1 against the West Indies in Navi Mumbai. **<><><> VISHNU/NET/1027 HRS**